www.aksharadarbar.com
గురువారం 12, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :187 | పేజీలు : 05 | వెల : 05

ఏచూరి అస్తమయం

- అనారోగ్యంతో కన్నుమూసిన కమ్యూనిస్టు యోధుడు
- ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ఎయిమ్స్‌లో తుదిశ్వాస
- మూడు పర్యాయాలు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి బాధ్యతలు
- ఏచూరి మరణంతో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం
- సంతాపం ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు

05

దండకారణ్యంలో పేకాట..!

- అన్నారం అడవుల్లో జోరుగా జూదం
- రోజు రూ.లక్షల్లో నడుస్తున్న అందర్, బాహర్ ఆట
- అడవిలో సీక్రెట్ ప్లేస్‌లో స్పెషల్ డెన్
- ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న జూదగాళ్లు
- రోడ్డున పడుతున్న పేకాట రాయుళ్లు

02

సామాన్యులు కన్నెత్తి చూడని ప్లేస్ అది. అంతేకాదు ఒకప్పుడు నక్సలైట్లకు కంచుకోటగా విరాజిల్లిన ప్రదేశమది. గతంలో ఆ అడవి పేరు చెబితేనే అడవిలో అలజడులు రేగిన పరిస్థితులు. అక్కడికి వెళ్లాంటే సామాన్య ప్రజలకు దుస్సాహసంగా భావించేవారు. చుట్టూ నాలుగు కిలోమీటర్లు ఎటు తిరిగినా మనిషి కనిపించని ప్రదేశమది. అలాంటి దట్టమైన అటవీ ప్రాంతాన్ని కొందరు వ్యక్తులు పేకాట స్థావరంగా మలుచుకున్న తీరు చర్చనీయాంశమవుతున్నది. ఈజీ మనీకి అలవాటుపడిన కొందరు వ్యక్తులు దండకారణ్యంలో పేకాట డెన్‌గా ఏర్పాటు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అన్నారం అడవుల్లో పెద్ద మొత్తంలో పేకాట నడుస్తున్నట్లు సమాచారం. కాటారం, మహదేవపూర్, చెన్నూర్ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పేకాట స్థావరాన్ని నడిపిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇక్కడికీ పలు ప్రాంతాల బడాబాబులు ఖరీదైన కార్లలో వస్తూ పెద్ద మొత్తంలో ఎంచక్కా పేకాట ఆడుతున్నారు. అయితే పట్టించుకోవాల్సిన నిఘా వర్గాలు, స్థానిక పోలీసులు జీ హుజూర్ అంటూ స్వాగతిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. - అక్షరదర్బార్, కాటారం

అభివృద్ధి అడుగులు

- నర్సంపేట పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న మెడికల్ కళాశాల
- 18న ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు
- అదేరోజు రూ.32 కోట్లతో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన
- పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు దామోదర, పొంగులేటి
- ఏర్పాట్లపై దృష్టి సారించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- పాకాల సరస్సు కట్ట పటిష్టత, కాలువల పునరుద్ధరణకు ప్లాన్

వరంగల్ జిల్లా నర్సంపేట శాసనసభ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. పకడ్బందీ ప్రణాళికతో ఇక్కడ డెవలప్మెంట్ ప్రతిపాదనలకు రూపకల్పన జరుగుతోంది. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న నర్సంపేట పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 18న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మెడికల్ కాలేజీని ప్రారంభించనున్నారు. అదే రోజు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.32 కోట్లతో తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తాజాగా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఈ ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలకు ముహూర్తం ఫిక్స్ చేశారు. దీంతో సంబంధిత అధికారులు ఈ కార్యక్రమాల నిర్వహణకు సన్నాహాలు చేపట్టారు.
- అక్షరదర్బార్, నర్సంపేట

04

బ్రోకర్ల దందా!

- పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇష్టారాజ్యం
- వివాహ రిజిస్ట్రేషన్ల కోసం ముడుపులు..
- గతంలో ఏసీబీకి పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్ ..
- అయినా అధికారుల తీరు మారలేదంటున్న బాధితులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

04

బాహాబాహీ..

- కౌశిక్‌రెడ్డి వర్సెస్ అరికెపూడి గాంధీ
- ఇద్దరి ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం
- కౌశిక్ ఇంటి వద్ద బైఠాయించిన అరికెపూడి గాంధీ..
- రణరంగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే నివాసం
- ఎమ్మెల్యే గాంధీ అరెస్ట్.. నార్సింగ్ పీఎస్‌కు తరలింపు
- గాంధీ అంతు చూస్తానని తొడగొట్టి సవాల్ చేసిన కౌశిక్‌రెడ్డి

05

- రోజు రూ.లక్షల్లో నడుస్తున్న లోన, బయట మహమ్మారి ఆట
- అడవిలో సీక్రెట్ ప్లేస్ లో స్పెషల్ డెన్లు
- ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న జూదగాళ్ళు
- రోడ్డున పడుతున్న పేకాట రాయుళ్లు

దండకారణ్యంలో అందర్,బహర్..!

అన్నారం అడవుల్లో జోరుగా పేకాట

అక్షరదర్బార్, కాటారంః సామాన్యులు కన్నెత్తి చూడని ప్లేస్ అది. అంతేకాదు ఒకప్పుడు నక్సలైట్లకు కంచుకోటగా విరాజిల్లిన ప్రదేశమది. గతంలో ఆ అడవి పేరు చెబితేనే అడవిలో అలజడులు రేగిన పరిస్థితులు. అక్కడికి వెళ్లాంటే సామాన్య ప్రజలకు దుస్సాహసంగా భావించేవారు. చుట్టూ నాలుగు కిలోమీటర్లు ఎటు తిరిగిన మనిషి కనిపించని ప్రదేశమది. అలాంటి దట్టమైన అటవీ ప్రాంతాన్ని కొందరు వ్యక్తులు పేకాట స్థావరంగా మలుచుకున్న తీరు చర్చనీయాంశమవుతున్నది. ఈజీ మనీకి అలవాటుపడిన కొందరు వ్యక్తులు దండకారణ్యంలో పేకాట డెన్గా ఏర్పాటు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అన్నారం అడవుల్లో పెద్ద మొత్తంలో పేకాట నడస్తున్నట్లు సమాచారం. కాటారం,మహదేవపూర్, చెన్నూర్ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పేకాట స్థావరాన్ని నడిపిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇక్కడికీ పలు ప్రాంతాల బడాబాబులు ఖరీదైన కార్లలో వస్తూ పెద్ద మొత్తంలో ఎంచక్కా పేకాట ఆడుతున్నారు. అయితే పట్టించుకోవాల్సిన నిఘా వర్గాలు, స్థానిక పోలీసులు జీ హుజూర్ అంటూ స్వాగతిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

రోజు లక్షల్లో నడస్తున్న పేకాట

అన్నారం అడవుల్లోని సీక్రెట్ డెన్స్లో రోజు లక్షల్లో ఆట నడుస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అందర్..బాహర్ పేరుతో సుమారు రూ.లక్ష నుంచి రూ.కోటి మేర వరకు వరకు పేకాట నడుస్తున్నట్లు సమాచారం.10 నుంచి 30 మంది వ్యక్తులు చుట్టూ చేరి ఆడుతుండగా వారి ఆటకు సహకరించేందుకుగానూ సెపరేట్గా బ్యాచ్ను మెయింటేన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలు ప్రాంతాలకు చెందిన బడాబాబులు కార్లు వేసుకుని వస్తుండగా వారు వచ్చినప్పటి నుండి ఆట ముగిసి వెళ్లిపోయే వరకు సేఫ్గా తీసుకువెళ్లేవరకు ఆ బ్యాచ్ పని చేస్తుందట. గంగారం ఎక్స్రోడ్డులో నివాముంటున్న ఓ వ్యక్తి ఇతర ప్రాంతాల నుండి వస్తున్న పేకాట రాయుళ్లను గంగారం ఎక్స్రోడ్డు నుంచి అన్నారం అడవుల వద్ద దించడానికి పనిచేస్తుండగా ఇదో సెపరేట్ పనిగా అతను ఎంచుకున్నాడు. పేకాట వచ్చే పేకాటరాయుల్లు మినిమం రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల వరకు వెంట తెచ్చుకుని ఆట ఆడుతారని సమాచారం.

పేకాట డెన్స్ లో కేటుగాళ్లు

పేకాటలో కేటు తీయడమనేది ఆనవాయితిగా ఉంటుందట. ఈ నేపథ్యంలోనే అన్నారం అడవుల్లో నడుస్తున్న పేకాట డెన్స్లో కేటుగాళ్లు చక్రం తిప్పుతున్నారు. పేకాట సజావుగా కొనసాగించడమే వీరి ప్రధాన కర్తవ్యం. పేకాట రాయుళ్లకు చుక్క, ముక్కను సప్లై చేయడమే కాకుండా అవసరమైతే దాడులకు దిగడానికి కూడా వీరు వెనుకాడరని టాక్. అయితే కేటుకోసం వీరు రోజుకు రూ.25 వేలు ఛార్జ్ తీసుకుంటారట. పేకాట రాయుళ్లు వచ్చినప్పటి నుండీ సాగనంపే వరకు అహర్నిశలు కష్టపడాల్సి ఉంటుంది. ఇందుకుగానూ సెపరేట్గా ఐదుగురు వ్యక్తులను రోజుకు వెయ్యి చొప్పును మాట్లాడుకుంటుండగా వారు పేకాట డెన్ చుట్టూ కాపలా కాస్తూ ఇన్ఫర్మేషన్స్ ఇస్తూ ఉండాలి. అంతేకాకుండా కేటుగాళ్లు వ్యవస్థను మేనేజ్ చేసుకుంటున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. వ్యవస్థలోని అధికారులను వీరి కనుసన్నల్లో ఉంచుకుని దర్జాగా పేకాట డెన్స్ను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా లక్షల్లో నడుస్తున్న పేకాట డెన్స్ను కేటుగాళ్లు దర్జాగా నిర్వహిస్తుండగా పట్టించుకోవాల్సిన నిఘా యంత్రాంగం విఫలమయ్యిందని పలువురు ఆరోపిస్తున్నారు.

రోడ్డున పడుతున్న పేకాటరాయుళ్లు

పేకాట ఫ్లేవర్ ను వ్యసనంగా మార్చుకున్న కొందరు పేకాట రాయుళ్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పచ్చని కుటుంబాల్లో పేకాట అనే మహమ్మారీని స్వాగతించుకుని కుదేలవుతున్నారు. ఆకరికి పెళ్లాం మెడలో పుస్తెలతాడుని అమ్ముకుని మరీ పేకాట ఆడుతున్న తీరు జాలిపడేలా చేస్తోంది. ముఖ్యంగా మహదేవపూర్, కాటారం మండలాలకు చెందిన కొందరు పేకాటరాయుళ్లు పేకాట దాష్టీకానికి బలవ్వగా ప్రస్తుతం వారి కుటుంబాలు రోడ్డునపడినట్లు తెలుస్తోంది. మహదేవపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పేకాటలో పెట్టిన డబ్బు పోవడంతో కారు, నగలు, నగదుతో పాటు ఇళ్లు అమ్మకానికి పెట్టిన దుస్థితి నెలకొన్నదని అక్కడి గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పేకాట రారాజుగా పిలుపించుకునే సదరు వ్యక్తి ఈ వ్యసనానికి అలవాటుపడి సుమారు రూ.కోటి మేర పేకాటలో పోగొట్టుకోవడంతో వంద, రెండొందలు అడుక్కునే స్థాయికి దిగజారిపోడం స్థానికంగా చర్చనీయాంశమయ్యింది. కాటారం మెయిన్ సెంటర్లో బిజినెస్ చేసే ఓ వ్యక్తి సైతం 60 లక్షలు పోగొట్టుకుని ఏంచేయలేని నిస్సహాయ స్థితిలోకి వచ్చాడని చెప్పుకుంటున్నారు. వీరే కాక బడాబాబులుగా పిలుపించుకునే మహదేవపూర్,కాటారం మండలానికి చెందిన వ్యక్తులు తమ ఇళ్లను గుల్ల చేసుకుని మటన్,చికెన్ షాపులు నిర్వహిస్తూ వ్యవసాయం చేసుకునే పరిస్థితిలోకి చేరుకున్నారన్నది ఓపెన్ సీక్రటే. పట్టించుకోవాల్సిన నిఘా యంత్రాంగం మామూలుగా వ్యవహరిస్తుండడంతో పేకాట మహమ్మారికి ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పేకాట రాయుళ్లపై ఎప్పటికప్పుడూ నిఘా పెట్టి పేకాట స్టావరాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికారులకు దిశానిర్దేశం

గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సీపీ.. కలెక్టర్

ట్రైసిటీ పరిధిలోని చెరువుల పరిశీలన

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం

అక్షరదర్బార్, హన్మకొండ: ఈనెల 16వ తేదీన ట్రైసిటీ పరిధిలో నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి కాజీపేటలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హసన్ పర్తి చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్వనీ తానాజీ వకాడే పరిశీలించారు. నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సీపీ, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ముఖ్యంగా నిమజ్జన జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రేన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటుపై సీపీ, కలెక్టర్ అధికారులతో చర్చించారు. సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు తిరుమల్, జితేందర్ రెడ్డితో పాటు నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, విద్యుత్, స్థానిక పోలీస్ అధికారులున్నారు.

నిమజ్జన ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

పీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దీక్షకుంటలో గణేష్ గ్రామైక్య సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. స్వయం సహాయక గ్రూపులకు ఐదు లక్షల చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీ రవీందర్, వీవోఏ యాకాంబ్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, దీక్షకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమార్ స్వామి, పులి నవీన్, రాంబాబు, కిరణ్, కొండల్ రెడ్డి, జక్కుల రాజు పాల్గొన్నారు

మహిళలకు చెక్కులు అందిస్తున్న రంజిత్ రెడ్డి

ప్రశాంతంగా పండుగలు నిర్వహించాలి

కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ముస్లిం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం మిలాద్ ఉన్నబి పండుగలు ఒకేరోజు వస్తున్నావని అందరూ శాంతియుత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలని ఎలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు, ఎస్సై పవన్ కుమార్, ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన
స్కూల్ బస్సు

- త్రుటిలో తప్పిన ప్రమాదం
- క్షేమంగా బయట పడిన విద్యార్థులు

అక్షర దర్బార్,తొర్రూరు/పెద్దవంగర: పెద్దవంగర పోలీస్ స్టేషన్ సమీపంలోని బ్రిడ్జి దగ్గర తొర్రూరుకు చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ బస్సు గురువారం సాయంత్రం అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ మరియు స్కూల్ యాజమాన్యం మీద తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎస్సై ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్, చెన్నారావుపేట : చెన్నారావుపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ రెడ్డిని గురువారం దుగ్గొండి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండారి ప్రకాష్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,దుగ్గొండి మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్లు కొత్తకొండ రవివర్మ,సుకినె నాగరాజు,అల్లాపురం ప్రదీప్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హరీష్ రావు అరెస్ట్

- మరికొందరు బీఆర్ఎస్ నేతలు కూడా..
- సైబరాబాద్ సీపీ ఆఫీస్ ముందు బీఆర్ఎస్ నేతల ఆందోళన
- ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో రాజకీయం కాక రేపుతోంది. బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదంలో తాజాగా మరో ట్విస్ట్ ఇచ్చారు పోలీసులు. బీఆర్ఎస్ సీనియర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ నేతలను కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారందరినీ శంషాబాద్ పీఎస్‌కు తరలించారు. కాగా తమ పార్టీ నేత కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వెంటనే అరెస్ట్ చేయాలని, లేకపోతే కోర్టుకు వెళ్తామంటూ హరీశ్ రావు సైబరాబాద్ సీపీ ఆఫీస్ ముందు ఆందోళనకు దిగారు. అలాగే ఆయనపై హత్యాయత్నం కేసు పెట్టాలని డిమాండ్ చేస్తూ అనుచరులతో కలిసి నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే సీపీ ఆఫీస్ దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే పరిస్థితి చేయి దాటకూడదనే ఉద్దేశంతో పోలీసులు హరీశ్ రావును, ఆయన అనుచరులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



బీఆర్ఎస్ యూత్ నాయకుల పరామర్శ

అక్షర దర్బార్, పరకాల : పరకాల గ్రామానికి చెందిన బొచ్చు బాబురావు తండ్రి బొచ్చు రాజయ్య దశ దిన కర్మలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10,500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో శాతరాశి సనత్ పటేల్, శిరిసే శ్రీకాంత్, కోట ప్రమోద్, సల్ల రాజుకుమార్, ఇమ్మడి సుమన్, గాలి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి

తొర్రూరు సీఐ జగదీష్

అక్షర దర్బార్,తొర్రూరు: ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని తొర్రూరు సీఐ జగదీష్ తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయా మండలాల గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...గణేష్ నిమజ్జనంలో అల్లర్లు చోటు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో క్రమశిక్షణ పాటించాలని, పోలీసులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమీషనర్ శాంతికుమార్, ఎస్సైలు ఉపేందర్, క్రాంతి కిరణ్, పిల్లల రాజు, రమేష్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ జగదీష్

ఎమ్మెల్యేను కలిసిన రాజిరెడ్డి

అక్షర దర్బార్, పరకాల: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,రాయపర్తి ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, చందుపట్ల రాఘవరెడ్డి, పుట్ట రాజు, మహ్మద్ అలీ, లక్కం శంకర్, మార్క కిరణ్, నాగారం బీరప్ప దేవాలయ చైర్మన్ పోతురాజు కోటి, రాంకొంరు, మోహన్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిదేవుడికి మహిళల మండపం..

- ప్రత్యేక పూజలందుకుంటున్న గణనాథుడు
- ముఖ్య అతిథిగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్

అక్షర దర్బార్,కేసముద్రం: ఆపదొస్తే ఆదుకునే ఆదిదేవుడికి ఆ అబలలు మండపం ఏర్పాటు చేశారు. ఎల్లప్పుడూ అభయమిచ్చే దేవుడిచ్చిన చిలువేరు సమ్మన్నను అతిథిగా పిలిచారు. విలేజీ కేసముద్రంలో 4 ఏళ్ళుగా మహిళలు ఐకమత్యంగా ఏర్పడి వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి చేయూతగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ నిలుస్తున్నారు. వినాయకుడిని కొలిస్తే విశ్వాన్ని కొలిచినట్లే.. అనే మాటను తూచా తప్పకుండా పాటిస్తున్నారు. సమాజ సేవలో ఎలాంటి ఫలితం ఆశించకుండా ఎక్కడ ఆపద వస్తే అక్కడ నేనున్నానంటున్న సమ్మిగౌడ్ కు ఆ ఆదిదేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి ఆయన సేవలు మరింత వ్యాప్తి చెందేలా సహకరించాలని మహిళలు వేడుకున్నారు.

పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

సింగరేణి రిటైర్డ్ కార్మికులను ఆదుకోండి

అక్షర దర్బార్, భూపాలపల్లి : సింగరేణి విశ్రాంత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గోదావరి కార్మిక సంఘం (టీవీజీకేఎస్– ఐఎఫ్ టీయూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ పిలుపునిచ్చారు. దీన స్థితిలో కిరాయి ఇండ్లలో ఉంటూ కిరాయి కట్టలేక వచ్చే పెన్షన్ సరిపోక ఉపాధి లేక బిడ్డలను పోషించలేక మానసిక వేదనతో విశ్రాంత కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, వారికి 250 గజాలు ఇంటి స్థలం ఇప్పించాలని కోరారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- నర్సంపేట పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న మెడికల్ కళాశాల
- 18న ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు
- అదేరోజు రూ.32 కోట్లతో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన
- పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు దామోదర, పొంగులేటి
- ఏర్పాట్లపై దృష్టి సారించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- పాకాల సరస్సు కట్ట పటిష్టత, కాలువల పునరుద్ధరణకు ప్లాన్

అభివృద్ధి దిశగా అడుగులు

అక్షరదర్బార్, నర్సంపేట: వరంగల్ జిల్లా నర్సంపేట శాసనసభ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. పకడ్బందీ ప్రణాళికతో ఇక్కడ డెవలప్మెంట్ ప్రతిపాదనలకు రూపకల్పన జరుగుతుంది. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న నర్సంపేట పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 18న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మెడికల్ కాలేజీని ప్రారంభించనున్నారు. అదే రోజు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.32 కోట్లతో తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తాజాగా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఈ ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలకు ముహూర్తం ఫిక్స్ చేశారు. దీంతో సంబంధిత అధికారులు ఈ కార్యక్రమాల నిర్వహణకు సన్నాహాలు చేపట్టారు.

- సిద్ధమైన కళాశాల

నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఈ ఏడాది నుంచి ఈ మెడికల్ కళాశాలలో తరగతుల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రిన్సిపల్ సహా ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఇతర సిబ్బందిని నియమించింది. కొద్ది రోజుల క్రితం విద్యార్థులు అడ్మిషన్లు కూడా పొందారు. ఈ కళాశాలలో తరగతుల నిర్వహణ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారద మెడికల్ కళాశాలను సందర్శించి నిర్వహణ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రారంభోత్సవానికి కళాశాలను సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. తాజాగా ప్రభుత్వం నర్సంపేటకు ఒక నర్సింగ్ కళాశాలను కూడా మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 18న ఉదయం జరిగే మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, ఎంపీ పోరిక బలరాంనాయక్ , ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొంటారని తెలిసింది.

- రూ 32 కోట్లతో...

అమృత్ పథకం ద్వారా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరాను మెరుగు పరిచేందుకు ఇటీవల సుమారు రూ.32 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ట్యాంకులు, కొత్తగా పైపులైన్ నిర్మాణంతో పాటు పైపులైన్ల పునరుద్ధరణ, ఇతర పనులు చేయడం ద్వారా తాగునీటి సరఫరాను పట్టణంలో మెరుగుపరిచేందుకు అధికారులు ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా 6.50 లక్షల లీటర్ల సామర్థ్యంతో కూడిన ఒక వాటర్ ట్యాంక్ నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ట్యాంకు నిర్మాణ పనులకు జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 18న శంకుస్థాపన చేయనున్నారని సమాచారం. ఇదే రోజు నర్సంపేట పట్టణంలో మరికొన్ని అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇటీవల 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల కోసం మంజూరైన రూ.4.50 కోట్లతో సాధ్యమైన త్వరలో పనులను మొదలు పెట్టేందుకు అధికారులు కొద్ది రోజుల క్రితం టెండర్ల ప్రక్రియ చేపట్టారు.

- పాకాలకు మహర్దశ

నర్సంపేట నియోజకవర్గానికి వరప్రదాయిని అయిన ఖానాపురం మండలంలోని పాకాల సరస్సుకు మహర్దశ పట్టనుందని తెలిసింది. ఈ సరస్సు కట్టను పటిష్టం చేయడంతో పాటు ఆయకట్టుకు నీరందించే కాలువల పునరుద్ధరణ కోసం ప్రతిపాదనలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాకాల కట్ట కాలువల పునరుద్ధరణ పనుల అంశాన్ని కొద్దిరోజుల క్రితం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో పాకాల సరస్సు కట్ట రివిట్మెంట్, సరస్సు కింద ఉన్న కాలువలను పునరుద్ధరణకు నిధుల మంజూరు కోసం నీటిపారుదల శాఖ ఇంజనీర్లు అంచనాలను రెడీ చేసే పనిలో ఉన్నట్లు తెలిసింది.

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

వరద బాధితులను ఆదుకోవాలి

సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

అక్షర దర్బార్, భూపాలపల్లి: రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. వరద బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరదల వల్ల నష్టపోయిన వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. వెంటనే బాధితులను ఆదుకోవాలని లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా సమితి నాయకులు క్యాథరాజు సతీష్, మాతంగి రామచందర్ నూకల చంద్రమౌళి నేరెళ్ల జోసెఫ్, పీక రవి, తిరుపతి, లావణ్య వనిత, సంధ్య, స్వప్న, రజిత సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

- పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇష్టారాజ్యం
- వివాహ రిజిస్ట్రేషన్ల కోసం ముడుపులు..
- గతంలో ఏసీబీకి పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్ ..
- అయినా అధికారుల తీరు మారలేదంటున్న బాధితులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

బ్రోకర్ల దందా!

అక్షర దర్బార్, పరకాల : పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారుతోంది. బ్రోకర్ల దందా రోజురోజుకూ మితిమీరుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన సబ్ రిజిస్ట్రార్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సంగతి తెలిసిందే. కార్యాలయంలో పనిచేసే కిందిస్థాయి సిబ్బందితోపాటు వ్యక్తిగత సహాయకుల నిర్వాకం వల్లే ఆ అధికారి అవినీతి నిరోధకశాఖకు చిక్కిందనే ఆరోపణలు బహిరంగంగానే వినిపించాయి. ఈ ఘటన మరువక ముందే.. మళ్లీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సేమ్ సీన్ రిపీట్ అవుతోందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మ్యారేజ్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయానికి వచ్చే దంపతుల నుంచి కొందరు బ్రోకర్లు అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పొందేందుకు మ్యారేజ్ సర్టిఫికెట్ తప్పనిసరి కావడంతో ఇదే అదునుగా భావించిన కొందరు ఏజెంట్లు ముడుపులు తీసుకొని సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలుస్తోంది. లంచం ఇవ్వలేని వారికి సర్టిపికెట్లు జారీచేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే ఈ తతంగం జరుగుతోందా..? లేక వాళ్లకు తెలియకుండానే బ్రోకర్లు ఈ దందా సాగిస్తున్నారా..? అనేది తేలాల్సి ఉంది.

అయినా మారలే..

కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపిల్లలు పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం రూ. లక్ష ఆర్థికసాయం అందిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. లక్షతోపాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ పథకాలకు మ్యారేజ్ సర్టిఫికెట్ తప్పనిసరి కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి పొందాల్సి ఉంది. ఇదే అదునుగా భావిస్తున్న బ్రోకర్లు మ్యారేజ్ సర్టిఫికేట్ కోసం లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజెంట్లు ముడుపులు తీసుకొని ప్రొసీజర్ అంతా తామే చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. నిబంధన ప్రకారం మ్యారేజ్ సర్టిఫికేట్ కోసం ముందుగా మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసిన తర్వాత రిజిస్ట్రార్ కార్యాలయంలో పత్రాలు రిజిస్ట్రార్‌కు చూపించి ముగ్గురు సాక్షాల సంతకాలతో ఫారం ఏ తో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. కానీ పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మాత్రం కొంతమంది బ్రోకర్లు నూతన జంటలకు మ్యారేజ్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు డబ్బులు తీసుకొని జంటలకు సంబంధం లేని వారితో సాక్షులను కూడా ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు సమాచారం. ఇంత తతంగం జరిగుతున్నా సబ్ రిజిస్ట్రార్ పట్టించుకోకపోవడం గమనార్హం. గతంలో సబ్ రిజిస్ట్రార్‌పై ఏసీబీ రైడ్ జరిగినా ఇంకా నూతనంగా వచ్చిన సబ్ రిజిస్ట్రార్ పట్టించుకోకపోవడం లేదని, ఇప్పటికైనా బ్రోకర్ల దందా లేకుండా నిబంధన ప్రకారం పనులు జరిగేలా చూడాలని పలువురు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

సీతారాం ఏచూరి అస్తమయం

అనారోగ్యంతో కన్నుమూసిన కమ్యూనిస్టు యోధుడు



- ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ఎయిమ్స్ లో తుదిశ్వాస
- మూడు పర్యాయాలు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు
- రాజ్యసభ సభ్యుడిగా సుదీర్ఘకాలం సేవలు..
- ఏచూరి మరణంతో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం
- సంతాపం ప్రకటించిన తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు

అక్షరదర్బార్, ఢిల్లీ : ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు, సీపీఎం అగ్రనేత, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత, ఇతర ఆరోగ్య సమస్యలతో ఏచూరి ఆగస్ట్ 19న దవాఖానలో చేరారు. వెంటిలేటర్‌పై డాక్టర్లు వైద్యం అందించారు. చివరికి పరిస్థితి విషమించడంతో గురువారం సాయంత్రం మృతిచెందారు. ఏచూరి మరణంతో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ఏచూరి అంచెలంచెలుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారు. 1992 నుండి ఆయన సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేస్తున్నారు. 2005 నుండి 2017 వరకు పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారు. ఏచూరి అకాల మృతిపై సీఎం రేవంత్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

అంచెలంచెలుగా..

సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించారు. హైదరాబాద్‌లో పెరిగారు. పదో తరగతి వరకు ఆల్ సెయింట్స్ హైస్కూల్లో చదివారు. 1969 తెలంగాణ ఉద్యమం సమయంలో ఢిల్లీ చేరుకున్నారు. ఏచూరి ఢిల్లీలోని ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో అడ్మిషన్ తీసుకున్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో మొదటి ర్యాంక్‌తో ఎకనామిక్స్‌లో బీఏ (ఆనర్స్) పూర్తి చేశారు. ఆ తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) నుంచి ఆర్థికశాస్త్రంలో ఎంఏ చేశారు. పీహెచ్‌డీ కోసం జేఎన్‌యూలో అడ్మిషన్ తీసుకున్నారు. అయితే 1975లో ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయినందున పూర్తి చేయలేకపోయారు. 1974లో భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ)లో చేరిన ఏచూరి సంవత్సరం తరువాత 1975లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)లో చేరారు. వరుసగా మూడుసార్లు జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఎమర్జెన్సీ తర్వాత, సంవత్సరంలో (1977-78) మూడుసార్లు JNU స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కేరళ, బెంగాల్ నుండి కాకుండా SFI జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన మొదటి వ్యక్తిగా నిలిచారు.

మూడుసార్లు జాతీయ ప్రధాన కార్యదర్శి..

1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీకి ఏచూరి ఎన్నికయ్యారు. 1986లో ఎస్ఎఫ్ఐ నుంచి వైదొలిగారు. 1992లో జరిగిన పద్నాలుగో జాతీయ సమావేశాల్లో పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. జూలై 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 19 ఏప్రిల్ 2015న సీపీఐ(ఎం) ఐదవ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2018లో మళ్లీ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2022లో, ఏచూరి మూడోసారి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఏచూరి భార్య సీమా చిస్తీ వృత్తిరీత్యా జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అతని మొదటి వివాహం వీణా మజుందార్ కుమార్తె ఇంద్రాణి మజుందార్ తో జరిగింది. అతనికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఏచూరి కుమారుడు ఆశిష్ 34 ఏళ్ల వయసులో కోవిడ్ కారణంగా మరణించారు.

బాహాబాహీ..

- కౌశిక్ రెడ్డి వర్సెస్ అరికెపూడి గాంధీ
- ఇద్దరి ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం
- కౌశిక్ ఇంటి వద్ద బైఠాయించిన అరికెపూడి
- రణరంగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే నివాసం
- ఎమ్మెల్యే గాంధీ అరెస్ట్..
- నార్సింగ్ పీఎస్ కు తరలింపు
- గాంధీ అంతు చూస్తానని తొడగొట్టి సవాల్ చేసిన కౌశిక్ రెడ్డి
- సీఐ, ఏసీపీ, ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్
- గ్రేటర్ లో పొలిటికల్ హీట్..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పొలిటికల్ ఫైట్ రాజకీయాలను హీటెక్కించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసం రణరంగంగా మారింది. తనను సవాల్ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో తాడోపేడో తేల్చుకుంటానంటూ కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లారు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. తన అనుచరులతో కలిసి భారీ కాన్వాయ్ తో వెళ్లి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద బైఠాయించారు. కౌశిక్ రెడ్డి ఇంట్లోకి చొచ్చుకువెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు వీరంగం వేశారు. రాళ్ల దాడి చేయడంతో కౌశిక్ రెడ్డి ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి కాంగ్రెస్ కార్యకర్తలను అక్కడి నుంచి తరిమేశారు. ఎమ్మెల్యే గాంధీని అరెస్ట్ చేసి నార్సింగ్ పీఎస్‌కు తరలించారు. తనపై కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. గాంధీ అంతు చూస్తానని తొడగొట్టి సవాల్ చేశారు. పోలీసులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు కౌశిక్ రెడ్డి. గాంధీ అనుచరులు దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సీఐ, ఏసీపీ, ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు.. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. మీ ఇంటికొస్తా ఇంటి మీద జెండా ఎగరేస్తా అంటే ఖాళీగా ఉన్నామా అన్నారు. బ్రోకర్ నా కొడుకులు నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకుంటామా అంటూ ఘాటుగా హెచ్చరించారు. గెలిపించకుంటే చచ్చిపోతా అని భయపెట్టి ఎమ్మెల్యేగా గెలిచిన ఇలాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు గాంధీ.

చర్యకు ప్రతిచర్య తప్పదు

మరోవైపు ఈ ఘటనపై కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యేకే రక్షణ లేదని అన్నారు. సామాన్య ప్రజలకు ప్రభుత్వం రక్షణ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. తనను హత్య చేయడానికి తన ఇంటి వద్దకు వచ్చారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం (సెప్టెంబరు 13వ తేదీ) 11 గంటలకు బీఆర్ఎస్ తడాఖా చూపిస్తామంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. ఇవాళ అరెకపూడి గాంధీ చేసిన చర్యకు ప్రతిచర్య ఉంటుందన్నారు. అరెకపూడి గాంధీ కృష్ణా జిల్లా నుంచి హైదరాబాద్‌కు వచ్చారని, తాను నిఖార్సైన తెలంగాణ బిడ్డనని కౌశిక్ రెడ్డి అన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, ఇతర అధికారులు సమన్వయంతో పని చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. నడికూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలపై చర్చించారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి

వికలాంగులకు బస్సు పాస్ లు పంపిణీ

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండలంలోని రాపల్లి పేట గ్రామానికి చెందిన వికలాంగులకు టీజీఎస్ ఆర్టీసీబస్సు పాసులను విబివో చంద్రమౌళి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలో 50 శాతం సబ్సిడీతో రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా వికలాంగులు ఉంటే సదరం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్సులతోపాటు ఒక ఫొటో రూ.50లతో దగ్గరలోని బస్సు పాస్ కౌంటర్ల వద్దకు తీసుకొని వస్తే వెంటనే ఫాక్స్ సౌకర్యం కల్పిస్తామని ఆయన వివరించారు.

బస్సు పాస్ లను అందజేస్తున్న పానుగంటి విష్ణువర్ధన్

పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలి

- పానుగంటి విష్ణువర్ధన్

అక్షర దర్బార్,కేసముద్రం : గ్రామపంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడిని తగ్గించాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం కేసముద్రం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, పంచాయతీ కార్యదర్శుల సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన కోరారు.